క్లుప్తంగా

నేడు సామూహిక అక్షరాభ్యాసం

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం శ్రీషిర్డీ సాయిబాబా చారిట్రబుల్ ట్రస్ట్, జ్ఞాన సరస్వతి ఆలయం ఆధ్వర్యంలో సామూహిక అక్షర అభ్యాసాన్ని నిర్వహించనున్నట్లు కూకట్‌పల్లికి చెందిన బాలత్రిపుర సుందరి బుధవారం ఒక ప్రకటనలో తె లిపారు. జ్ఞాన సరస్వతి మూల నక్షత్రం సందర్భంగా బడికి పంపించే పిల్లలందరికఅ ఉచితంగా అక్షరభ్యాసం చేయించనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ఆలేరు : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. నియామకానికి సహకరించి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మి గిలిన సీట్ల కోసం అర్హత గల ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నందగిరి లింగస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 16వరకు అడ్మిషన్ తీసుకోవాలని కోరారు.

విచారణ అధికారిగా జెడ్పీ సీఈఓ

భువనగిరిటౌన్ : రామన్నపేట ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయి నాలుగవ తరగతి ఉద్యోగిపై దాడి చేశారని వెంటనే చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశించారు. జెడ్పీ సీఈఓ శోభరాణిని విచారణ అధికారిగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజుల్లో సమగ్ర విచారణ నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆశ్రమ రికార్డుల పరిశీలన

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమ రికార్డులను బుధవారం మండల న్యాయసేవా అధికార సంస్థ లీగల్ వలంటీర్ బత్తుల గణేష్ పరిశీలించారు. వికలాంగులకు ఆశ్రమంలో కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గోపతి మీనాక్షి, కనుమత రెడ్డి, జ్యోతి తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించాలి

గుండాల : వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ సూచించారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది సమావేశంలో మాట్లాడుతూ ఇమ్యూనైజేషన్ చేసిన పిల్లల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పక నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హైమావతి, హెచ్‌ఈఓ సత్యం, సూపర్‌వైజర్ కరుణ, పీహెచ్‌ఎన్ వనజాకుమారి, రవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి క్రీడా శిబిరం

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం ఇన్‌చార్జ్ పిట్టల ఆంజనేయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఏదునూరి మల్లేష్, జిల్లా ఖోఖో ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె రమేష్‌రెడ్డి, బొల్లేపల్లి అశోక్, పిట్టల శ్రీశైలం, సందీప్, సాయినాథ్, భార్గవి, వర్షిత, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్‌పై ఆరోపణలు అవాస్తవం

మోత్కూరు: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని మోత్కూరు పాత తాలూకా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చేడె చంద్రయ్య అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీన్మార్ మల్లన్నతో కొంతమంది కుమ్మక్కై ఎమ్మెల్యేను బదనాం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సామేల్ సహకారంతో ఎమ్మెల్సీగా గెలిచిన విషయాన్ని తీన్మార్ మల్లన్న గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల శ్రీరాములు, మెంట నగేష్, జిట్ట లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

అడ్డగూడూరు : ఎమ్మెల్యే మందుల సామేల్‌పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ వైస్‌చైర్మన్ లింగాల నరిసరెడ్డి, ఇటికాల చిరంజీవి పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్ , గోలి రాంరెడ్డి,బైరెడ్డి సందీప్ రెడ్డి, బాలెంల మహేందర్ , సోమన్న వెంకన్న పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టి గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన రంగయ్య గౌడ్, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నాని,శాలిగౌరారం గ్రామానికి చెందిన శంకుయాదవ్ , వేముల పాండుపై చర్య తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మేకల పవన్ ఎస్‌ఐ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఏరువాక ప్రారంభం.. సాగు ముమ్మరం

ఆత్మకూరు(ఎం), రామన్నపేట : ఏరువాక ప్రారంభం కావడంతో రైతన్నలు సాగు పనులు ముమ్మరం చేశారు. ఆత్మకూరు(ఎం), రామన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం ట్రాక్టర్లు, నాగళ్లతో కొందరు రైతులు దుక్కులు దున్నడం, అచ్చుతోలే పనులను చేపట్టగా మరికొందరు రైతులు పత్తి విత్తనాలు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. మహిళా కూలీలు, రైతుల కుటుంబాలతో వ్యవసాయ బావుల వద్ద సందడి నెలకొంది. విత్తనాలు, ఎరువుల దుకాణాలు రైతులతో కిటికిటలాడాయి.



ఆత్మకూరు(ఎం)లో పత్తి విత్తనాలు విత్తుతున్న కూలీలు



రామన్నపేట : వ్యవసాయ పరికరాలు సిద్ధం చేసుకుంటున్న రైతులు



రామన్నపేట : నారుమడి సిద్ధం చేస్తున్న రైతు



రామన్నపేట : దుక్కి దున్నుతున్న దోజర్లు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భూదాన్‌పోచంపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పైలట్ గ్రామం వంకమామిడిలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా ముందున్న పోచంపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మందకొడిగా ఉంటే ఎలా అని అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిరుపేద లబ్ధిదారులుంటే వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఇంటి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అ రెండో దశలో మంజూరైన ఇళ్లను కూడా వెంటనే పనులు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్‌సింగ్, డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ మేఘన, పంచాయతీ కార్యదర్శి సుష్మ పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయ అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు

పాఠశాలల సందర్శన

పోచంపల్లిలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సందర్శించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారికి సూచనలు చేశారు. గత ఏడాది మిగిలిపోయిన బియ్యం, ఇతర సరుకులను వినియోగించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

భువనగిరి : సాగుల ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. అనంతరం శాస్త్రవేత్త మధుశేఖర్ పంటల సాగు, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యావన శాఖ అధికారి మాధవి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఆర్ఐ బలరాం, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసన్న, మౌనిక, అభ్యుదయ రైతులు మల్లేష్, మహేందర్‌రెడ్డి, దానయ్య, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

తుర్కపల్లి : పంటల సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విభాగం సహయ అచార్యులు డాక్టర్ చైతన్య అన్నారు. బుధవారం వెల్పుపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్బరంగా ఆయన మాట్లాడుతూ సాగులో రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పంటల మార్పిడి విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రాచురాన్, రమ్యశ్రీ, ఎంఏఈ ఉమాశ్రీ, ఏఈ జెస్సీ, సత్తయ్య, యాదగిరి, మధు, బాలయ్య పాల్గొన్నారు.



భువనగిరి : మాట్లాడుతున్న అనిల్‌కుమార్

సంస్థాన్ నారాయణపురం: పంట సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత డాక్టర్ దామోదర్‌రాజు, డాక్టర్ సమితపరమేశ్వరీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పంట సాగులో యూరియా వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వర్షితరెడ్డి, ఏఈఓ బీ. శివకుమార్, సైదులు, శశిబింద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



బొమ్మలరామారం : స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

బొమ్మలరామారం : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ పద్మావతి అన్నారు. మండల కేంద్రంతో పాటు చీకటిమామిడి గ్రామంలోని విత్తన దుకాణాల్లో బుధవారం జిల్లా అంతర్గత విత్తన తనిఖీ బృందం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల లైసెన్స్ కాపీలను, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌లను పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రశీదులు ఇవ్వాలని వారి పేర్లను నమోదు చేస్తూ రిజిస్టర్ మెంటైన్ చేయాలని, స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏఓలు దుర్గేశ్వరి, పూజ, కీర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

తుర్కపల్లి : రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని ఏడీఏ పద్మావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మాదాపూర్ గ్రామాల్లో విత్తన విక్రయ కేంద్రాల్లో తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీరాములు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

యాదగిరిగుట్ట: మూసీ శుద్ధీకరణపై సీఎం రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో జరుగుతున్న సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనపై మాటలు తప్పా పనులు చేయడం లేదని విమర్శించారు. మూసీ శుద్ధీకరణలో అవసరమైన చోట ఈటీపీలు, ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల్ల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, నాయకులు కాల్నే స్వామి, జోగు శ్రీనివాస్, ఎస్.కె లతీఫ్, ఎస్‌కే షరీఫ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

ఉపాధిహామీ పనులపై నిర్లక్ష్యం వహించొద్దు

అడ్డగూడూరు : ఉపాధిహామీ పనులపై నిర్లక్ష్యం వహించొద్దని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 4వ విడుత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల తనిఖీలో టీఏల నుంచి రూ.4,226, సీఓ నుంచి రూ.1, 930, కార్యదర్శుల నుంచి రూ. 3, 2326, ఏపీఓ నుంచి రూ.1000 రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో సీనీయర్ మెట్‌గా ఈదుల రమేష్ ఐదు సంవత్సరాల నుంచి ఉపాధి పనులు నిర్వహిస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ గా రమేష్‌ను నియమించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, ఎంపీడీఓ శంకరయ్య, ఏపీఓ రవీందర్, నర్సయ్య, టీఏలు శృతి, అశోక్, వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

గెలుపే లక్ష్యంగా పని చేయండి

భువనగిరి : స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ కోరారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రంలో 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం భువనగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ప్రకటించారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు చిర్కా సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు వెంకటేష్, సురేష్, వైజయంతి, శ్రీనివాస్, అంజనేయులు, శేఖర్, మణికంఠ, ఉపేందర్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

భూదాన్‌పోచంపల్లి : మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో 11 ఏళ్ల మోదీ పాలన కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యశాల కన్వీనర్ గంజి బస్వలింగం, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, నాయకులు నోముల గణేశ్, చెరుకు వెంకటేశ్, సుశీల, బస్వయ్య, ఏలే శ్రీనివాస్ పాల్గొన్నారు.



భువనగిరి : మాట్లాడుతున్న అశోక్‌గౌడ్

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

భువనగిరి : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని డీడబ్ల్యూఓ నర్సింహ, సీడీపీఓ శైలజ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట – అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మి, కవిత, అంగన్‌వాడీ టీచర్ సరిత, ఇందిర పలువురు గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో అమ్మ మాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జ్యోత్స్న మాట్లాడుతూ పిల్లలకు 30 నెలలు నిండిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచింగ్ మెటీరియల్‌ను తల్లిదండ్రులకు పరిచయం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ షమీమ్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రమ, రాజమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు

బొమ్మలరామారం : మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 1, 2లో బుధవారం అమ్మమాట– అంగన్‌వాడీబాటను నిర్వహించారు. 3 నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. గుడ్డు బిర్యాని చేసి పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. పద్మ, అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, శోభ, ఆర్పీ సుజాత, ఆయా కె. శోభ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు

భూదాన్‌పోచంపల్లి : పార్టీ కోసం కష్టపడేవారికే పదవులు వస్తాయని డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ క్రియాశీల కార్యకర్తల సంస్థాగత నిర్మాణ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ పదవులను ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో వరంగల్ మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ధనవంత్రి, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, తడక రమేశ్, గునిగంటి రమేశ్, తోట శ్రీనివాస్, గునిగంటి వెంకటేశ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ భువనగిరి పట్టణ, మండల, బ్లాక్ కాంగ్రెస్ పదవులను ఆశిస్తున్న వారి నుంచి బుధవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఎన్నికల పరిశీలకులు ధనవంతిలు దరఖాస్తులు స్వీకరించారు. భువనగిరి పట్టణ శాఖ అధ్యక్ష పదవి కోసం 3 మండల అధ్యక్ష పదవి కోసం 15 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పార్టీ నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి

వైభవంగా కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవాలు బుధవారం కొనసాగాయి. తిరందాసు రామలింగం సుశీల, వెంకటేశంజ్యోత్స్న, జగన్నాథంపవిత్ర, మహేష్‌రమాదేవి,కాంశెట్టి చంద్రశేఖర్–శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. బత్తుల విప్లవ్–వాణి, చిలుక నాగరాజు – నిత్య దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వేడుకలో ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆలయ అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, తాడూరి పరమేష్, తొర్పునూరి నర్సింహ, ఎలుగుబెల్లి అనిల్‌కుమార్, బొడ్డు రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అనుబంధ దేవాలయం శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా అంకురార్పణ, హోమం, ధ్వజ రోహణం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్య నిర్వహణాధికారి మోహన్ బాబు గారి, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

సంక్షిప్త సమాచారం

మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా రచ్చ పల్లవి

ఆత్మకూరు(ఎం): మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన రచ్చ పల్లవి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లిఖార్జున్

చౌటుప్పల్ : మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన గోద మల్లిఖార్జున్‌ను నియమిస్తూ బుధవారం మన ఆలోచన సాధన సమితి ఈ వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్‌రావు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పాడి రైతులకు అవగాహన

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పప్పుజాతి గడ్డిరకాలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి, రఘునాథపురం పశువైద్యాధికారి డాక్టర్ భాస్కర్, రైతులు ఎడ్ల రామచంద్రారెడ్డి, మోటె బాలమల్లేశం, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబటి సోమయ్య, ఉపాధ్యక్షులుగా దండబోయిన వెంకన్న, తొంట అబ్బులు, ప్రధాన కార్యదర్శిగా బొడిగ శ్రీను, సహాయ కార్యదర్శిగా నోముల రమేష్, తోట యాదగిరి, కోశాధికారిగా పొన్నగాని యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా భీమ్‌రెడ్డి మోహన్‌రెడ్డి, దోర్న సతీష్, ఎర్రబెల్లి పరశురాములు, ఎర్రబెల్లి నవీన్, బుంగ నవీన్, దండబోయిన నాగరాజు, శివరాత్రి వెంకటేష్, తాటిపాముల బ్రహ్మచారి, కాసగాని ఆంజనేయులు, గౌరవ సలహాదారులుగా లెంకల సుజాత, ఎర్రబెల్లి మల్లమ్మ, సలహాదారులుగా శ్యాంశెట్టి రమేష్, కొండా సోంమల్లు, గొడిశాల వెంకన్న, చిలుక రాములు, దండెబోయిన శ్రీను, అంబటి విజయ్‌కుమార్, కస్తూరి వీరస్వామి, చెరుకు నర్సయ్య, దొంతరబోయిన యాదగిరి, తొంట తిరుపయ్యలను ఎన్నుకున్నారు.

లేగ దూడలపై దాడి

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బుధవారం గుర్తు తెలియని జంతువు దాడి చేయడంతో రెండు లేగ దూడలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన పుచ్చుల లచ్చినారయ్య, దశరథకు చెందిన వ్యవసాయ బావుల వద్ద పాకలో కట్టేసిన లేగ దూడలపై గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపివేసింది. సదరు రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని పరిశీలించారు. దాడి చేసింది హైనా అయి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు.

కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలి

మోత్కూరు : ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు ఇ వ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నూతన రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు ఇస్తున్న రేషన్ బియ్యాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, వేముల దశరథ, పైళ్ల సతీష్, తిరుమల్‌రెడ్డి, బాలనర్సయ్య, నల్లపోగుల వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

గుండాల : పంట రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ గంగుల ప్రభాకర్ కోరారు. బుధవారం మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు రుణం పొందిన లబ్ధిదారులు సంవత్సరంలోపు రెన్యూవల్ చేసుకుంటే తక్కువ వడ్డీ పడుతుందన్నారు. కార్యక్రమంలో విలేజ్ బుక్ కీపర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వందరోజుల యాక్షన్ ప్లాన్



మురుగు కాలువల్లో ఆయిల్‌బాల్స్ వేస్తున్న కార్మికులు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో వందరోజుల యాక్షన్ ప్లాన్ కొనసాగుతోంది. పట్టణంలోని 28వ వార్డులో మురుగు కాలువల్లో బుధవారం ఆయిల్‌బాల్స్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. 3, 8, 24, 25 వార్డులలో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

మోత్కూరు : తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం పారిశుద్ధ్య సిబ్బందికి చెత్త సేకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం చెత్త సేకరణపై అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, నీటి నిర్వహణ ప్రత్యేక స్పెషలిస్టు సత్యనారాయణ, సిబ్బంది శ్రవణ్‌కుమార్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలి పరిధిలో కొండగడప, బుజిలాపురం, కొండాపురం, రాజన్న గూడెం, ఆరెగూడెం, పద్మశాలీ కాలనీ, ఇందిరానగర్, కాశవారిగూడెంలలోని ప్రభుత్వ పాఠశాలలు , అంగన్‌వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. తరగతి గదులను శుభ్రం చేసి పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.

ఆలేరు అభివృద్ధిని విస్మరిస్తున్న పాలకులు



మాట్లాడుతున్న పసుపునూరి వీరేశం

ఆలేరు: ఆలేరు అభివృద్ధిని పాలకులు విస్మరిస్తున్నారని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం విమర్శించారు. బుధవారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పేరుకే నియోజకవర్గ కేంద్రంగా ఉందన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో ఆలేరు అసెంబ్లీ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలన్నారు. రూ.200కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఆలేరులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కమిటీ కో–కన్వీనర్ రాచకొండ జనార్థన్, సభ్యులు చెక్క వెంకటేష్, నంద గంగేష్, కామిటికారి అశోక్, సముద్రాల సత్యం, బిక్కిరి సహదేవ్, బాంబే రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.